నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దేవరకద్ర/దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 11 : దేవరకద్ర మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని మండల విద్యుత్ ఏఈ సత్తయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 220 కేవీ విద్యుత్ ఉపకేంద్రం, మరికల్ మండల కేంద్రంలోని 132/33కేవీ విద్యుత్ కేంద్రంలో అత్యవసర మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా మండలాల విద్యుత్ ఏఈలు సత్తయ్య, సురేశ్‌బాబు, సోఫిన్ ఫిర్దోస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 220 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో, అలాగే 132 మరికల్ ఉప కేంద్రాల్లో అత్యవసర మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్‌తో అభివృద్ధి

పోతులమడుగులో ప్రచారం చేస్తున్న సత్యనారాయణ

భూత్పూర్, అక్టోబర్ 11 : బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని మాజీ సర్పంచ్ మనెమోని సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని పోతులమడుగులో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ గ్రామానికి ప్రభుత్వం తరఫున వస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాభివృద్ధికి మంజూరు చేసిన పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటుకు వేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేశ్‌చందర్, నాయకులు వెంకటయ్య, రాజారెడ్డి, శ్రీనివాసులు, గుండన్న పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

దేవరకద్ర, అక్టోబర్ 11 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమైనా సమస్య లుంటే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఎలాంటి అభివృద్ధి పనులు, తీర్మానాలు చేసేందుకు వీలులేదన్నారు. నిరంతం కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

విద్యార్థులను సన్మానిస్తున్న పాఠశాల బృందం

కొత్తకోట, అక్టోబర్ 11 : ఉమ్మడి జిల్లా స్థాయి (జోనల్ టోర్నమెంట్)కు మండలంలోని అమడబాకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మోహన్ తెలిపారు. వనపర్తి జిల్లా స్థాయి అండర్-17 బాలుర, బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ పోటీలకు ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్ మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలో 12వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌కు వాలీబాల్‌లో బాలురలో శివకుమార్, బాలికల విభాగంలో శైలజ, భార్గవి, హిందూ ఎంపికయ్యారు. ఎంపికైనా విద్యార్థులను బుధవారం సర్పంచ్ బుచ్చన్న సత్కరించారు. కార్యక్రమంలో జమీల్, శ్రీనివాసులు, భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, రాధిక, ధనుంజయ్‌గౌడ్, భార తమ్మ, కవిత పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గోపన్‌పల్లి

- సీసీగా మారిన అంతర్గత రోడ్లు
- సీసీ కెమెరా నిఘాలో గ్రామం
- ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డుకు ఎంపిక

గ్రామంలో రైతు వేదిక

దేవరకద్ర, అక్టోబర్ 11 : గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణ పల్లెలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ తర్వాత సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో గ్రామం మరింత అభివృద్ధిలో పయనిస్తుందని అందుకు నిదర్శనం గ్రామమే. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడక ముందు గ్రామంలో సీసీ రోడ్లు లేకపోవడంతో బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సుమారు రూ.90లక్షల వ్యయంతో గ్రామంలో వివిధ వార్డుల్లో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణం చేపట్టారు. గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో వివిధ వార్డుల్లో అదేవిధంగా గ్రామంలో వైకుంఠధామం, డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టారు. అదేవిధంగా హరితహారంలో భాగంగా గ్రామంలో సుమారు మూడు వేల మొక్కలను నాటారు. గ్రామంలో రూ.75లక్షలతో ఐదు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. గ్రామంలో మహిళ డ్వాక్రా భవనం, వాల్మీకి కమ్యూనిటీ భవనం నిర్మాణం చేశారు. ప్రస్తుతం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులు, ఎస్సీ కమ్యూనిటీ భవనం, యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా గ్రామస్తుల సహకారంతో గ్రామంలో 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గతంలో బిందే నీటి కోసం గ్రామ సమీపంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి మంచి నీళ్లు తీసుకొచ్చేవారు. ప్రస్తుతం మీషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి నల్ల ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. దీంతో గ్రామస్తులు సంతోషంగా ఉన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. గ్రామంలో ఎమైనా సమస్యలుంటే గ్రామస్తులతో చర్చించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నాం.

- కోట్ల రజత రెడ్డి, సర్పంచ్, గోపన్‌పల్లి

రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న అటవీశాఖ సీసీఎఫ్ అభికారి క్షితిజ

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 11 : దక్షిణ కాశిగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వర స్వామికి అటవీ శాఖ సీసీఎఫ్ అధికారి క్షితిజ బుధవారం దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఆమె కుటుంబ సభ్యులతో ఆలయానికి రాగా వారికి ఆలయ కమిటీ తరఫున ఘనంగా స్వాగతించారు. అనంతరం రామలింగేశ్వర స్వామికి అభిషేకం, అర్చనలతో పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ తరఫున వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, పాలక మండలి సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, చంద్రమౌళి యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు వైద్యసేవలు అందించాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎన్క్యూఎస్ బృందం

మదనాపురం పీహెచ్‌సీని పరిశీలిస్తున్న ఎన్క్యూఎస్ బృందం

మదనాపురం, అక్టోబర్ 11 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం (ఎన్క్యూఎస్) నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ బృందం డాక్టర్ నిషాంత్ జైస్వాల్, డాక్టర్. సిన్ని రవి సందర్శించారు, పీహెచ్‌సీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పీహెచ్‌సీ రికార్డులు, పరిశుభ్రత తదితర అంశాలపై తనిఖీ చేశారు. రోగులకు అందించే వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించారు. ప్రైవేట్ దవాఖానలకు దీటుగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రవిశంకర్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భవాని, ఉన్నత అధికారులు, సూపర్‌వైజర్ ప్రమీల, సురేశ్, విజయ్, మహేందర్, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు నాల్గొన్నారు.

కాటవరంలో 55 గొర్రెలు చోరీ

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 11 : మండలంలోని కాటవరంలో 55 గొర్రెలు చోరీ జరిగినట్లు అడ్డాకుల ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని తిమ్మాయపల్లి గ్రామ శివారులో కాటవరం గ్రామానికి చెందిన కాపరులు మంగళవారం రాత్రి గొర్రెలను నిలుపుకోగా అందులో 55 గొర్రెలను మధ్యరాత్రి దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. నర్సింహకు చెందిన 25 గొర్రెలు, కొండన్నకు చెందిన 15, నాగన్నకు చెందిన 15 గొర్రెలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ విషయంపై భూత్పూర్ సీఐ రామకృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి గొర్రెల చోరీపై బాధితులతో మాట్లాడి ఆరా తీశారు. చోరీకి గురైన గొర్రెల విలువ సుమారు రూ.5లక్షలు ఉంటుందని తెలిపారు.

15 నుంచి దసరా నవరాత్రి ఉత్సవాలు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, అక్టోబర్ 11 : దసరా నవరాత్రి ఉత్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. బుధవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను అందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. గౌరవ అధ్యక్షుడిగా సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, అధ్యక్షుడుగా నారాయణయాదవ్, ఉపాధ్యక్షులుగా బోరింగ్ నర్సింహులు, గడ్డంరాములు, ఎల్.విజయ్, నరేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం యాదయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా నర్సింహులు, కార్యదర్శులుగా వెంకటయ్య, పరశురాం, సహాయ కార్యదర్శులుగా గడ్డం ప్రేమ్‌కుమార్, శ్రీశైలం, శ్రీను నియమించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, సభ్యులుగా సత్యయ్యగౌడ్, రత్నయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), అక్టోబర్ 11 : చిన్నచింతకుంట మండలం పర్దీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బిక్కి శ్రీకాంత్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట రాము స్థానిక నాయకులతో కలిసి శ్రీకాంత్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వ్యక్తికి జైలు శిక్ష

కొత్తకోట, అక్టోబర్ 11 : కొత్తకోట మండలం కానాయపల్లి, కనిమెట్ట, దంతనూరు గ్రామాల్లో చోరీకి పాల్పడ్డ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పాల్‌వాయి గ్రామానికి చెందిన వడ్డె గోపాల్ మూడు కేసులో నిందితుడు. 2016 నుంచి గోపాల్‌పై విచారణ కొనసాగుతుండగా ఆ మూడు కేసుల్లో ఆరు నెలల చొప్పున రూ.200న గమను జరిమానా విధిస్తూ ఆత్మకూర్ జూనియర్ జడ్జి శిరీష తీర్పు వెల్లడించినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.